| యోహాను సువార్త 2వ అధ్యాయము | | John Chapter 2 |
|---|---|---|
| మూడవ దినమున గలిలయలోని కానా అను ఊరిలో ఒక వివాహము జరిగెను. యేసు తల్లి అక్కడ ఉండెను | 1 | And the third day there was a marriage in Cana of Galilee; and the mother of Jesus was there: |
| యేసును, ఆయన శిష్యులును ఆ వివాహమునకు పిలువబడిరి | 2 | And both Jesus was called, and his disciples, to the marriage. |
| ద్రాక్షారసమై పోయినప్పుడు, యేసు తల్లి - వారికి ద్రాక్షారసము లేదని ఆయనతో చెప్పగా, యేసు ఆమెతో- | 3 | And when they wanted wine, the mother of Jesus saith unto him, They have no wine. |
| “అమ్మా, నాతో నీకేమి పని? నా సమయమింకను రాలేదు” అనెను. | 4 | Jesus saith unto her, ***Woman, what have I to do with thee? mine hour is not yet come***. |
| ఆయన తల్లి పరిచారకులను చూచి - ఆయన మీతో చెప్పునది | 5 | His mother saith unto the servants, Whatsoever he saith unto you, do it. |
| చేయుడనెను. యూదుల శుద్ధీకరణాచార ప్రకారము రెండేసి మూడేసి తూములు పట్టు ఆరు రాతిబానలు అక్కడ ఉంచ బడియుండెను | 6 | And there were set there six waterpots of stone, after the manner of the purifying of the Jews, containing two or three firkins apiece. |
| యేసు - “ఆ బానలు నీళ్లతో నింపుడి” అని వారితో చెప్పగా, వారు వాటిని అంచుల మట్టుకు నింపిరి. | 7 | Jesus saith unto them, ***Fill the waterpots with water.*** And they filled them up to the brim. |
| అప్పుడాయన వారితో - “మీరిప్పుడు ముంచి, విందు ప్రధాని యొద్దకు తీసికొనిపోండి” అని చెప్పగా, వారు తీసికొనిపోయిరి. | 8 | And he saith unto them, ***Draw out now, and bear unto the governor of the feast***. And they bare it. |
| ఆ ద్రాక్షారసము ఎక్కడ నుండి వచ్చెనో ఆ నీళ్లు ముంచి తీసికొనిపోయిన పరిచారకులకే తెలిసినది గాని విందు ప్రధానికి తెలియక పోయెను, గనుక ద్రాక్షారసమైన ఆ నీళ్లు రుచి చూచినప్పుడు ఆ విందు ప్రధానిపెండ్లి కుమారుని పిలిచి - | 9 | When the ruler of the **feast** had tasted the water that was made wine, and knew not whence it was: (but the servants which drew the water knew;) the governor of the feast called the bridegroom, Gen 29:22. Judges 14:10 |
| “ప్రతివాడును మొదట మంచి ద్రాక్షారసమును పోసి, జనులు మత్తుగా ఉన్నప్పుడు జబ్బురసము పోయును నీవైతే ఇదివరకును మంచి ద్రాక్షారసము ఉంచుకొనియున్నావు” అని అతనితో చెప్పెను. | 10 | And saith unto him, Every man at the beginning doth set forth good wine; and when men have well drunk, then that which is worse: but thou hast kept the good wine until now. |
| గలిలయలోని కానాలో, యేసు ఈ మొదటి సూచకక్రియను చేసి తనమహిమను బయలుపరచెను అందువలన ఆయన శిష్యులు ఆయన యందు విశ్వాసముంచిరి. | 11 | This beginning of miracles did Jesus in Cana of Galilee, and manifested forth his glory; and his disciples believed on him. |
| అటుతరువాత ఆయనయు, ఆయన తల్లియు, సహోదరులును, ఆయన శిష్యులును కపెర్నహూమునకు వెళ్లి అక్కడ కొన్ని దినములుండిరి. | 12 | After this he went down to **Capernaum**, he, and his mother, and his **brethren**, and his disciples: and they continued there not many days. Matt 4:13, 9:1, 11:23 Mark 1:21, 2:1 Luke 4:23, 4:31 Matt 12:46, 13:55, Mark 3:31, 6:3, Luke 8:19, John 7:3, 5, Acts 1:14, 1st Cor 9:5, Gal 1:19 |
| యూదులు పస్కాపండుగ సమీపింపగా యేసు యెరూషలమునకు వెళ్లి, | 13 | And the Jews' passover was at hand, and Jesus went up to Jerusalem. |
| దేవాలయములో ఎడ్లను గొర్రెలను పావురములను అమ్మువారును రూకలు మార్చువారును కూర్చుండుట చూచి, | 14 | And found in the temple those that sold oxen and sheep and doves, and the changers of money sitting: |
| త్రాళ్లతో కొరడాలుచేసి, గొర్రెలను ఎడ్లనన్నిటిని దేవాలయములో నుండి తోలివేసి, రూకలు మార్చువారి రూకలు చల్లివేసి, వారి బల్లలు పడద్రోసి, | 15 | And when he had made a scourge of small cords, he drove them all out of the **temple**, and the sheep, and the oxen; and poured out the changers' money, and overthrew the tables; Matt 21:12 |
| పావురములు అమ్మువారితో- “వీటిని ఇక్కడ నుండి తీసికొనిపొండి నా తండ్రి యిల్లు వ్యాపారపుటిల్లుగా చేయకుడి” అని చెప్పెను. | 16 | And said unto them that sold doves, ***Take these things hence; make not my Father's house an house of merchandise.*** |
| ఆయన శిష్యులు “నీ యింటినిగూర్చిన ఆసక్తి నన్ను భక్షించు చున్నది” (కీర్తనలు 69:9) అని వ్రాయబడియున్నట్టు జ్ఞాపకము చేసికొనిరి. | 17 | And his disciples remembered that it was written, The zeal of thine house hath eaten me up. Psa 69:9 |
| కాబట్టి యూదులు - నీవు ఈ కార్యములు చేయుచున్నావే ఏ సూచకక్రియను మాకు | 18 | Then answered the Jews and said unto him, What **sign** |

| | | |
|---|---|---|
| చూపెదవని ఆయనను అడుగగా, | | shewest thou unto us, seeing that thou doest these things? Matt 12:38, 16:1, Mark 8:11, Luke 11:16, 1st Cor 1:22 |
| యేసు - "ఈ దేవాలయమును పడగొట్టుడి, మూడు దినములలో దాని లేపుదును" అని వారికి ఉత్తరమిచ్చెను. | 19 | Jesus answered and said unto them, ***Destroy this temple, and in three days I will raise it up.*** Matt 26:61, 27:40 16:21, 17:23, 20:19, 26:61, 27:63, Mark 8:31, 10:34, Luke 9:22, 18:33, 24:7 |
| యూదులు -ఈ దేవాలయము నలువదియారు సంవత్సరములు కట్టిరే నీవు మూడు దినములలో దానిని లేపుదువా? అనిరి. | 20 | Then said the Jews, Forty and six years was this temple in building, and wilt thou rear it up in three days? |
| అయితే ఆయన తన శరీరమను దేవాలయమును గూర్చి ఈ మాట చెప్పెను. | 21 | But he spake of the temple of his body. |
| ఆయన మృతులలో నుండి లేచిన తరువాత ఆయన ఈ మాట చెప్పెనని ఆయన శిష్యులు జ్ఞాపకము చేసికొని, లేఖనమును, యేసు చెప్పిన మాటను నమ్మిరి. | 22 | When therefore he was risen from the dead, his disciples remembered that he had said this unto them; and they believed the scripture, and the word which Jesus had said. |
| ఆయన పస్కా పండుగ సమయమున యెరూషలేములో ఉండగా, ఆ పండుగలో అనేకులు ఆయన చేసిన సూచక క్రియలను చూచి ఆయన నామమందు విశ్వాసముంచిరి. | 23 | Now when he was in Jerusalem at thepassover, in the feast day, many believed in his name, when they saw the miracles which he did. |
| అయితే యేసు అందరిని ఎరిగినవాడు గనుక ఆయన తన్ను వారి వశము చేసికొనలేదు. ఆయన మనుష్యుని అంతర్యమును ఎరిగినవాడు, | 24 | But Jesus did not commit himself unto them, because he **knew** all men, 1st Sam 16:7, Psa 7:9, Acts 1:24, Rom 8:27, Rev 2:23 |
| గనుక ఎవడును మనుష్యుని గూర్చి ఆయనకు సాక్ష్యమియ్య నక్కరలేదు. | 25 | And needed not that any should testify of man: for he knew what was in man. |